# చరిత్ర

**1.** నెల్లూరు రాజులతో పోరాటం చేసింది ఎవరు?

1) బ్రహ్మనాయుడు 2) బాలచంద్రుడు 3) కాటమరాజు 4) వీరరాజు

**2.** తెలుగులో మొదటి పద్య కావ్యం?

1) శ్రీమదాంధ్ర మహాభారతం 2) రామాయణం

3) మహాభాగవతం 4) ఏదీకాదు

**3.** పల్నాటి వీరులు ఎవరు?

1) బ్రహ్మనాయుడు 2) బాలచంద్రుడు

3) బ్రహ్మనాయుడు, బాలచంద్రుడు 4) కాటమరాజు

**4.** శ్రీమదాంధ్ర మహాభారతాన్ని మొదటి తెలుగు పద్య కావ్యంగా రచించిన వారు?

1) నన్నయ 2) తిక్కన 3) ఎర్రన 4) పై వారందరూ

**5.** తెలుగులో కవిత్రయం అని ఎవరినంటారు?

1) నన్నయ, తిక్కన, ఎర్రన 2) రన్న, పొన్న, పంప

3) నన్నయ, ఏకామ్రనాథ, పంప 4) విద్యానాథుడు, తిక్కన, వల్లభరాయుడు

**6.** ప్రతాపరుద్ర యశోభూషణం గ్రంథ రచయిత ఎవరు?

1) ఏకామ్రనాథ 2) వల్లభరాయుడు 3) విద్యానాథుడు 4) పంప

**7.** కాకతీయ వంశ మూల పురుషుడు ఎవరు?

1) మొదటి ప్రోలరాజు 2) మొదటి బేతరాజు 3) దుర్జయ 4) గంగయ

**8.** కాకతీయుల ఆస్థాన భాష?

1) తెలుగు 2) సంస్కృతం 3) ప్రాకృతం 4) అన్నీ

**9.** ఆంధ్ర రాజులుగా ప్రసిద్ధిగాంచిన వారు?

1) విజయనగర రాజులు 2) శాతవాహనులు

3) రేచర్ల పద్మనాయకులు 4) కాకతీయులు

**10.** కాకతీయులు మొదట ఎవరి వద్ద సైనికులుగా, సామంతులుగా పనిచేశారు?

1) రాష్ట్రకూటులు, చాళుక్యులు 2) రాష్ట్రకూటులు, చోళులు

3) రాష్ట్రకూటులు, పల్లవులు 4) రాష్ట్రకూటులు, కళ్యాణీ చాళుక్యులు

**11.** ఎవరి పతనానంతరం కాకతీయులు స్వతంత్ర పాలకులుగా ఆవిర్భవించారు?

1) రాష్ట్రకూటులు 2) పశ్చిమ చాళుక్యులు

3) విష్ణుకుండినులు 4) వేములవాడ చాళుక్యులు

**12.** రుద్రమదేవి పరిపాలనా కాలం ఏది? (క్రీ.శ.)?

1) క్రీ.శ. 1262 – 89 2) క్రీ.శ. 1262 – 1300

3) క్రీ.శ. 1262 – 82 4) క్రీ.శ. 1162 – 1262



www.eenadupratibha.net
www.eenadupratibha.net

**13.** రాజధానిని హనుమకొండ నుంచి ఓరుగల్లుకు మార్చిన కాకతీయ రాజు?
1) గణపతిదేవుడు 2) రుద్రదేవుడు
3) ప్రతాపరుద్రుడు 4) రెండో ప్రోలరాజు

**14.** హనుమకొండలో వేయిస్తంభాల గుడిని నిర్మించింది ఎవరు?
1) రెండో ప్రోలరాజు 2) ప్రతాపరుద్రుడు 3) రుద్రదేవుడు 4) గణపతిదేవుడు

**15.** రుద్రమదేవి కాలంలో కాకతీయ రాజ్యాన్ని సందర్శించిన ఇటలీ యాత్రికుడు ఎవరు?
1) ప్లీనీ 2) టాలమీ 3) పాహియాన్ 4) మార్కోపోలో

**16.** కాకతీయుల కాలంలో గ్రామ పెద్దను ఏమని వ్యవహరించేవారు?
1) రట్టడి 2) గ్రామజి 3) గ్రామణి 4) భద్రపాల

**17.** రుద్రదేవ మహారాజుగా పేరుగాంచింది ఎవరు?
1) రుద్రదేవుడు 2) గణపతిదేవుడు 3) రుద్రమదేవి 4) ప్రతాపరుద్రుడు

**18.** కాకతీయుల కాలంలో సామంత రాజుల తిరుగుబాటును సమర్థవంతంగా అణచివేసింది?
1) రుద్రమదేవి 2) ప్రతాపరుద్రుడు
3) గణపతిదేవుడు 4) రుద్రమదేవి, ప్రతాపరుద్రుడు

**19.** రుద్రమదేవి కాలంలో తిరుగుబాటు చేసింది ఎవరు?
1) రేచర్ల ప్రసాదిత్యుడు 2) జాయపసేనాని
3) గన్నయ 4) కాయస్థ అంబదేవుడు

**20.** రుద్రమదేవి ఎక్కడ జరిగిన యుద్ధంలో మరణించింది?
1) చందుపట్ల 2) దేవరకొండ 3) రాచకొండ 4) ఓరుగల్లు

**21.** గ్రామాల్లో శిస్తును వసూలు చేసేది ఎవరు?
1) నాయంకరులు 2) సామంతులు 3) ఇక్తాలు 4) మున్సబుదారులు

**22.** మోటుపల్లి అభయ శాసనం వేయించింది ఎవరు?
1) గణపతిదేవుడు 2) కాకతీయ రుద్రదేవుడు 3) మహాదేవుడు 4) రెండో ప్రోలరాజు

**23.** రెండో ప్రతాపరుద్రుడిని ఓడించి, కాకతీయ పాలనను అంతమొందించింది?
1) అల్లావుద్దీన్ ఖిల్జీ 2) మహమ్మద్‌బీన్ తుగ్లక్
3) ఇబ్రహీం లోడీ 4) సికిందర్ లోడీ

**24.** ఏ సంవత్సరంలో కాకతీయ పాలన అంతమైంది?
1) క్రీ.శ. 1336 2) క్రీ.శ. 1323 3) క్రీ.శ. 1326 4) క్రీ.శ. 1347

**25.** పల్నాటి వీరుల చరిత్ర గ్రంథ రచయిత ఎవరు?
1) తిక్కన 2) విద్యానాథుడు 3) శ్రీనాథుడు 4) నన్నయ

**26.** పల్నాటి వీరుల చరిత్రలో ప్రధాన పాత్రధారుడు?
1) బాలచంద్రుడు 2) బ్రహ్మనాయుడు
3) నీలచంద్రుడు 4) కాటమరాజు

27. కిందివాటిలో దేన్ని కర్ణాటక సామ్రాజ్యంగా పిలిచేవారు?
1) బహమనీ రాజ్యం 2) విజయనగర సామ్రాజ్యం
3) కుతుబ్‌షాహీ సామ్రాజ్యం 4) అసఫ్‌జాహీ సామ్రాజ్యం

28. విజయనగరం అంటే అర్థం ఏమిటి?
1) విజయాల నగరం 2) విలాసాల నగరం
3) ధనిక నగరం 4) బంగారు నగరం

29. విజయనగర సామ్రాజ్యాన్ని ఏ సంవత్సరంలో స్థాపించారు?
1) క్రీ.శ. 1347 2) క్రీ.శ. 1326 3) క్రీ.శ. 1336 4) క్రీ.శ. 1356

30. విజయనగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) కృష్ణ 2) కావేరి 3) తుంగభద్ర 4) గోదావరి

31. ఎవరి ఆశీస్సులతో విజయనగర సామ్రాజ్య స్థాపన జరిగింది?
1) విద్యారణ్యస్వామి 2) సుబ్రమణ్యస్వామి
3) రామానుజస్వామి 4) కుబేరస్వామి

32. విజయనగర రాజులు ఏ దేవుడిని కొలిచేవారు?
1) విరుదుడు 2) విశాలదుడు 3) విరూపాక్ష 4) విజయాక్ష

33. విజయనగర సామ్రాజ్యం సుమారు ఎన్ని సంవత్సరాలు వర్ధిల్లింది?
1) 250 2) 350 3) 150 4) 200

34. విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించిన వంశాలు (వరుస క్రమంలో) ఏవి?
1) సంగమ, సాళువ, తుళువ, అరవీటి 2) సంగమ, తుళువ, అరవీటి, సాళువ
3) సంగమ, సాళువ, అరవీటి, తుళువ 4) సంగమ, తుళువ, సాళువ, అరవీటి

35. శ్రీకృష్ణదేవరాయల పరిపాలన కాలం?
1) క్రీ.శ. 1506 – 29 2) క్రీ.శ. 1509 – 39
3) క్రీ.శ. 1509 – 29 4) క్రీ.శ. 1509 – 26

36. క్రీ.శ.1420లో విజయనగరాన్ని మొదటగా సందర్శించింది?
1) నికోలోకాంటె 2) అబ్దుల్ రజాక్ 3) డొమింగో పేయిజ్ 4) న్యూనిజ్

37. అబ్దుల్ రజాక్ ఏ దేశానికి చెందిన వర్తకుడు?
1) ఇటలీ 2) ఇరాక్ 3) అఫ్గనిస్థాన్ 4) పర్షియా

38. విరూపాక్ష, పంపాదేవి ఆలయాలు ఏ నదీ తీరాన ఉన్నాయి?
1) తుంగభద్ర 2) కృష్ణ 3) కావేరి 4) గోదావరి

39. విజయనగరం ఏడు వలయాలతో ఏర్పడి, కోట గోడలు కలిగి ఉందని పేర్కొన్నది ఎవరు?
1) అబ్దుల్ రజాక్ 2) నికోలోకాంటె 3) డొమింగో పేయిజ్ 4) న్యూనిజ్

40. విజయనగర రాజులు దుర్భేధ్యమైన కోట గోడలు, గోపురాలతో నగరాన్ని నిర్మించినట్లు పేర్కొన్నది ఎవరు?
1) అబ్దుల్ రజాక్ 2) డోమింగో పేయిజ్ 3) న్యూనిజ్ 4) నికోలోకాంటె

**41.** విజయనగరాన్ని ఎన్ని భాగాలుగా విభజించారు?

1) రెండు 2) మూడు 3) నాలుగు 4) అయిదు

**42.** సామాన్య ప్రజలు ఎన్నో భాగంలో నివసించేవారు?

1) నాలుగు 2) మూడు 3) రెండు 4) అయిదు

**43.** విజయనగర రాజులు మేలురకం గుర్రాలను ఏ దేశాల నుంచి దిగుమతి చేసుకున్నారు?

1) రోమ్, ఇరాన్ 2) ఇరాక్, రోమ్ 3) అరేబియా, ఇరాన్ 4) అరేబియా, ఇరాక్

**44.** ముస్లిం పోరాట యోధులను సైన్యంలో నియమించిన విజయనగర రాజు?

1) రెండో దేవరాయలు 2) శ్రీకృష్ణదేవరాయలు 3) హరిహరరాయలు 4) బుక్కరాయలు

**45.** శ్రీకృష్ణదేవరాయల కాలంలో విజయనగరాన్ని సందర్శించిన యాత్రికుడు?

1) డోమింగ్ పేయిజ్ 2) అబ్దుల్ రజాక్ 3) నికోలోకాంటె 4) న్యూనిజ్

**46.** విజయనగర రాజుల కాలంలో సైనిక విధానంలో అమల్లో ఉన్నది?

1) నాయకర విధానం 2) మున్సబుదారీ విధానం

3) సైన్యసహకార విధానం 4) అమర నాయకర విధానం

**47.** నిర్ణీత ప్రాంతంపై రెవెన్యూ శిస్తు వసూలు చేసే అధికారాన్ని ఏమంటారు?

1) అమరం 2) నాయక 3) అమీర్ 4) జాగీర్

**48.** శ్రీకృష్ణదేవరాయల పరిపాలన కాలంలో పోర్చుగీస్ వారు తమ స్థావరాలను ఎక్కడ స్థాపించారు?

1) మచిలీపట్నం 2) నాగపట్నం 3) బొంబాయి 4) గోవా

**49.** శ్రీకృష్ణదేవరాయల కాలంలో ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున జరిగే పండుగ ఏది?

1) శివరాత్రి 2) ఉగాది 3) విజయదశమి 4) దీపావళి

**50.** ఆముక్తమాల్యద గ్రంథాన్ని శ్రీకృష్ణదేవరాయలు ఎవరి జీవితం ఆధారంగా రచించాడు?

1) ఉండాళ్ 2) తిరుక్కురళ్ 3) ఆండాళ్ 4) అచరాదేవి

**51.** రాక్షస తంగడి యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?

1) క్రీ.శ. 1556 2) క్రీ.శ. 1566 3) క్రీ.శ. 1546 4) క్రీ.శ. 1565

**52.** కిందివాటిలో అరవీటి వంశస్థుల రాజధాని ఏది?

1) చంద్రగిరి 2) కొండవీడు 3) పెనుకొండ 4) కొండపల్లి

**జవాబులు**

1-3; 2-1; 3-3; 4-4; 5-1; 6-3; 7-3; 8-1; 9-4; 10-1; 11-2; 12-1; 13-2; 14-3; 15-4; 16-1; 17-3; 18-1; 19-4; 20-1; 21-1; 22-1; 23-2; 24-2; 25-2; 26-1; 27-2; 28-1; 29-3; 30-3; 31-1; 32-3; 33-1; 34-1; 35-1; 36-1; 37-4; 38-1; 39-1; 40-1; 41-3; 42-1; 43-3; 44-1; 45-1; 46-4; 47-1; 48-4; 49-3; 50-3; 51-4; 52-1.

**రచయిత: అమరనేని కృష్ణ**